"అందులో నీ దేశం, అబలను." ఈ జాతీయ వాదం నన్ను ఎప్పుడూ ఆకర్షించలేదు. నన్ను ఒక్కటే ప్రశ్న బాధిస్తోంది. "ప్లీడర్లంటే ఇంత ఏవగింపు ఎందుకు ? ఈమె నన్ను డబాయించే బదులు (ప్లీడర్నని లోకువా) వాణ్ణే ఎందుకు డబాయించదు ?"

❋

# పెద్దల సుద్దులు

"మన అయ్యవార్లంగారు అంత తెలివి గలవాడా అండీ. ఆయన కొడుకు వొట్టి దద్దమ్మగా తయారయ్యాడేమండీ ?" అని అడిగాడు ఆంజయ్య.

కామావధాన్లు, జెందెం వేగంగా తిప్పుచూ, "అవునోయ్, మన పెద్దలు చెప్పనే చెప్పారు. పండిత పుత్రః పరమశుంఠః అన్నారు."

"అయితే మన శాస్త్రిగారి కొడుకు మాటేం చెపుతారు ? తండ్రి కంటే గొప్ప వాడయ్యేటట్టున్నాడే !"

"అదీ మన పెద్దలే చెప్పారు. ఎక్కడున్నా పులికి పిల్లిపిల్ల పుడుతుందటోయ్." అన్నాడు కామావధాన్లు.

"అవునండి, అవును. మనపెద్దలు చెప్పందేముంది ?" అని నాలిక మడత వేశాడు అంజయ్య.